


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
శుక్రవారం
07-03-2025
పేజీలు: 02




# పేరు కాపీ కొట్టారు.. బోర్డు పీకారు..!

హైదరాబాద్ లో సంతోష్ దాబా పేరుతో ఉన్న బోర్డులను అధికారులు తొలగించారు. తమ హోటల్ పేరును ఇతరులు వాడుకుంటున్నారని సంతోష్ దాబా యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. దీంతో వారికి గతంలోనే కోర్టు నోటీసులు ఇచ్చింది. కొందరు బోర్డులు తొలగించారు. మరికొందరు మాత్రం అలాగే కొనసాగించారు. దీంతో అధికారులు 200కు పైగా బోర్డులు పీకేశారు.


# ఛావా రివ్యూ

మరాఠా యోధుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాథను మనకు 'ఛావా' చిత్రంలో చూపించే ప్రయత్నం చేశారు. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం నేడు భారీ అంచనాల మధ్య థియేటర్లలో రిలీజ్ అయింది. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుందో ఈ రివ్యూలో చూద్దాం. ఛత్రపతి శివాజీ మహారాజ్ మరణంతో మరాఠా సామ్రాజ్యం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇదే అనువుగా భావించిన మొగల్ చక్రవర్తి ఔరంగజేబు(అక్షయ్ ఖన్నా) మరాఠా సామ్రాజ్యాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తాడు. అయితే, అతడికి ఊహించని విధంగా ఛత్రపతి శంభాజీ మహారాజ్(విక్కీ కౌశల్) అడ్డుగా నిలుస్తాడు. తన యుద్ధవిద్యలు మొగల్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాడు శంభాజీ. ఈ పరిణామంతో ఔరంగజేబు స్వయంగా యుద్ధభూమిలో దిగుతాడు. అయితే, మరాఠా సామ్రాజ్యంలో శంభాజీకి కొందరు వెన్నుపోటు పొడిచి ద్రోహం తలపెడతారు. మరి ఈ క్రమంలో శంభాజీ మహారాజ్ తన సామ్రాజ్యాన్ని కాపాడుకుంటారా లేదా..? శత్రుసైన్యం తో కలిసి శంభాజీకి వెన్నుపోటు పొడిచింది ఎవరు..? అనే విషయాలు తెలియాలంటే ఈ సినిమాను వెండితెరపై చూడాల్సిందే. ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ అద్భుతమైన పర్ఫార్మెన్స్ ఇచ్చారు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో అతడి నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆయన డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాను మరింత ఎలివేట్ చేసే విధంగా ఉన్నాయి. రష్మిక మందన్న తనకు ఇచ్చిన పాత్రను సమర్ధవంతంగా పోషించింది. ఆమె పాత్రకు ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ లిమిటెడ్‌గా ఉంటుంది. ఔరంగజేబు పాత్రలో అక్షయ్ ఖన్నా డీసెంట్‌గా పర్ఫార్మ్ చేశాడు. అశుతోష్ రానా, దివ్య దత్తా, డయానా పెంటీ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఇలాంటి చారిత్రక చిత్రాలలో కథాబలం ఎంత బాగున్నా, దాని ఎగ్జిక్యూషన్ కూడా బాగుండాలి. దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ డైరెక్షన్ ఆకట్టుకున్నా, స్క్రీన్ ప్లే విషయంలో ఇంకాస్త షార్ప్‌గా ఉండాల్సింది. ప్రేక్షకులను ఎంగేజింగ్‌గా పెట్టడంలో స్క్రీన్ ప్లే తడబడింది. ఫస్ట్ హాఫ్ సాగదీతగా అనిపిస్తుంది. సెకండ్ హాఫ్‌లోని వార్ సీన్స్‌ను మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దాల్సింది. వెన్నుపోటు, ద్రోహం వంటి అంశాలను మరింత బలమైన ఎమోషన్‌తో ప్రెజెంట్ చేసి ఉండాల్సింది. అలా చేసి ఉంటే కథను మరింత ఆసక్తిగా ముందుకు తీసుకెళ్లేవారు. కథలో బలమైన పాత్రలు చాలా ఉన్నప్పటికీ, కొన్నింటికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చినట్లు అనిపిస్తుంది. శివాజీ మహారాజ్ వాయిస్ ఓవర్‌తో పాటు కొంచెం విజువల్ గ్లింప్స్ కూడా ఉండి ఉంటే సినిమాకు మరింత ఇంపాక్ట్ వచ్చేది. ఔరంగజేబు పాత్రలో అక్షయ్ ఖన్నా బాగా సూట్ అయినా, తన పాత్రకు మరికొంత ప్రాధాన్యత ఇచ్చి ఉండాల్సింది.

లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ మహారాజ్ వీరత్వాన్ని చాలా కన్విక్షన్‌తో ప్రెజెంట్ చేశారు. కానీ, స్క్రీన్‌ప్లే పై మరింత ఫోకస్ పెట్టి ఉంటే సినిమాకు బలం చేకూరేది. ఏఆర్ రెహమాన్ సంగీతం డీసెంట్‌గా ఉంది. రిషి విర్మాని, ఇర్షద్ కమిల్ డైలాగ్స్ ఆకట్టుకుంటాయి. ఎడిటింగ్ వర్క్ ఇంకాస్త బెటర్‌గా ఉండాల్సింది. ముఖ్యంగా ఫస్ట్ హాఫ్‌లో కొన్ని సీన్స్‌లో మనకు ఎడిటింగ్ లోపం కనిపిస్తుంది. నిర్మాణ విలువలు ఆకట్టుకుంటాయి. సినిమాలోని విజువల్స్ చాలా గ్రాండియర్‌గా కనిపిస్తాయి. సౌరభ్ గోస్వామి సినిమాటోగ్రఫీ మరికొంత మెరుగ్గా ఉండాల్సింది.

మొత్తంగా చూస్తే, 'ఛావా' చిత్రం ఓ హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా ఆకట్టుకుంటుంది. విక్కీ కౌశల్ అద్భుతమైన పర్ఫార్మెన్స్ ఈ సినిమాకు బలంగా నిలిచింది. కానీ, కొన్ని సాగదీత సీన్లు, లెంగ్తీగా అనిపించే నెరేషన్ సినిమాకు మైనస్‌గా నిలిచాయి. ఛత్రపతి శివాజీ మహారాజ్, శంభాజీ మహారాజ్‌ల వీరత్వాన్ని మరోసారి చూడాలని అనుకునేవారికి ఈ సినిమా కనెక్ట్ అవుతుంది. కామన్ ఆడియన్స్ కూడా ఈ సినిమాను ఈ వీకెండ్‌లో ట్రై చేయవచ్చు.



# రాబిన్‌హుడ్' నుంచి మార్చి 10న స్పెషల్ సాంగ్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. గురువారం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. "ది హాటెస్ట్ సర్ప్రైజ్ ఆఫ్ ది ఇయర్" గా సిజ్లింగ్ దివా కేతికా శర్మ నటించిన స్పెషల్ సాంగ్ మార్చి 10న విడుదల కానుంది. ఈ ట్రాక్ లో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్ గా కనిపించనుంది. ఇది ప్రేక్షకులను, సంగీత ప్రియులను సర్ ప్రైజ్ చేయబోతోంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కేతిక శర్మ గ్లామరస్ లుక్ ఆకట్టుకుంది. బోల్డ్, స్టన్నింగ్ పెర్ఫామెన్స్ లతో ఆకట్టుకునే కేతిక శర్మ ఈ సాంగ్ లో అదరగొట్టబోతోంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ బ్యుటీఫుల్ సినిమాటోగ్రఫీని అందించారు. కోటి ఎడిటర్‌గా పనిచేస్తుండగా, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది.

# 9న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్

## భారత్ - న్యూజిలాండ్ మధ్య తుది పోరు
## 25 ఏళ్ల తర్వాత కివీస్‌తో భారత్ ఫైనల్ పోరు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఫైనల్ మ్యాచ్ ఈ నెల 9న జరగనుంది. భారత్ – న్యూజిలాండ్ మధ్య తుది పోరు ఉండనుంది. అయితే 25 ఏండ్ల తరువాత టీమిండియా, న్యూజిలాండ్ మరోసారి తలపడనుంది. 2000లో గంగూలీ సారధ్యంలో కివీస్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఓటమి చెందింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 264/6 స్కోరు చేసింది. కానీ, లక్ష్య ఛేదనలో కివీస్‌ను ఆపలేకపోయిన భారత్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 25 ఏళ్ల క్రితం తలపడిన ప్రత్యర్థులు ఇప్పుడు మరోసారి కప్ కోసం బరిలోకి దిగబోతున్నారు. 2000ల 'దాదా' జట్టుపై కివీస్ విజయం సాధించి టైటిల్ సాధించింది. అప్పటి పొరపాట్లను పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఇప్పుడు భారత జట్టుపై ఉంది. అయితే అప్పటి ఇండియన్ బ్రాండ్ క్రికెట్‌కి, ఇప్పటి ఆటతీరుకు అస్సలు సంబంధం లేదు. గంగూలీ సేనతో పోలిస్తే ఇప్పుడు రోహిత్ సేన అన్ని విభాగాల్లోనూ బలంగా ఉంది. ఇప్పుడు 8వ నంబర్ వరకూ ఉన్న బ్యాటర్లు ఫామ్‌లో ఉండటం సానుకూలాంశం. ఒకరిద్దరు విఫలమైనా ఏమాత్రం 'కంగారు' పడకుండా జట్టును గెలిపించిన సందర్భాలను ఇప్పటికే చూశాం. ఇక బౌలర్ల విషయంలోనూ మెరుగైన స్క్వాడ్‌తోనే భారత్ బరిలోకి దిగింది. 'నలుగురు' స్పిన్నర్ల మంత్రంతో ప్రత్యర్థి కివీస్‌ను అడ్డుకొనేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఇప్పటికే లీగ్ దశ మ్యాచులో కివీస్‌ను కంగారు పెట్టి సెమీస్‌కి వచ్చాం. మ్యాచ్‌ను




అయితే ఏ క్షణంలోనైనా మలుపు తిప్పగల సమర్థులు కివీస్ జట్టులో ఉన్నారు. ఫలితం అంచనాలు ఎలా ఉన్నా ఆఖరి బంతి వరకు పోరాడటం వారి నైజం. ఛాంపియన్స్ ట్రోఫీలో మనం అలాంటి ఆట తీరు చూశాం కూడా. అందుకే ఒక్క ఛాన్స్ కూడా ఇవ్వకుండా టీమ్ ఇండియా తమ మీద ఉన్న 'ఫైనల్ ఫెయిల్' ముద్రను చెరిపేసుకోవాలి.

న్యూజిలాండ్‌తో భారత తుది జట్టు(అంచనా): శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.

# స్ట్రీమింగ్ కి వచ్చేసిన "మనమే"

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా కృతి శెట్టి హీరోయిన్ గా ఆయేషా ఖాన్ కీలక పాత్రలో నటించిన చిత్రాన్ని దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కించారు. అయితే ఈ చిత్రం గత ఏడాది జూన్ లో రిలీజ్ కి వచ్చింది. కానీ అప్పడు నుంచి ఓటిటి రిలీజ్ కి నోచుకోలేదు. దీనితో అప్పడు నుంచి ఈ సినిమా ఓటిటి రిలీజ్ కోసం ఎదురు చూస్తున్న ఆడియెన్స్ కి ఫైనల్ గా నేడు గుడ్ న్యూస్ వచ్చేసింది. ఈ సినిమాని అమెజాన్ ప్రైమ్ వారు సొంతం చేసుకోగా ఈరోజు మార్చ్ 7 నుంచే స్ట్రీమింగ్ కి వచ్చేసింది. సో ఈ ఫ్యామిలీ డ్రామాని అపుడు మిస్ అయ్యి చూడాలి అనుకునే వారు అమెజాన్ ప్రైమ్ వీడియోలో చూడవచ్చు. ఇక ఈ చిత్రానికి హీషం అబ్దుల్ వహాద్ సంగీతం అందించగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మాణం వహించారు.



సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# కింగ్స్టన్ రివ్యూ




రిలీజ్ కి వచ్చిన లేటెస్ట్ చిత్రాల్లో కోలీవుడ్ ప్రముఖ సంగీత దర్శకుడు అలాగే హీరో కూడా అయినటువంటి జివి ప్రకాష్ కుమార్ నటించిన చిత్రం "కింగ్స్టన్" కూడా ఒకటి. తమిళ్ తో పాటు తెలుగులో కూడా రిలీజ్ కి వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో సమీక్షలో చూద్దాం. ఇంకా కథలోకి వస్తే.. 1982 సమయంలో తమిళనాట తూవథుర్ అనే తీరపు గ్రామం అక్కడి గ్రామస్తులు ఎన్నటికీ చేపలు వేట చేయలేరు అనే విధంగా శపించబడుతుంది. అది ప్రస్తుత సమయానికి కూడా కొనసాగగా కింగ్ గా పిలవబడే కింగ్స్టన్ (జి వి ప్రకాష్ కుమార్) తూతుకూడికి చెందిన ఓ స్మగ్లింగ్ గ్యాంగ్ ని లీడ్ చేసే థామస్ (సాబూమోన్ అబ్దుస్మాద్) తో పని చేయడానికి రెడీ అవుతాడు. కానీ థామస్ చేస్తుంది మరో స్మగ్లింగ్ అని తెలుసుకొని ఆ పని వదిలేద్దాం అనుకుంటాడు. అలా మళ్ళీ తన శపించబడిన సముద్రపు వేటకే వెళ్లాలని డిసైడ్ అవుతాడు. మరి ఆ శాపాన్ని తాను ఛేదించగలిగాడా? అసలు ఆ శాపం వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? చివరికి ఏమయ్యింది అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూసి తెలుసుకోవాలి. ఈ చిత్రంలో పాయింట్ ఒకింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. కొంచెం ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ కోరుకునేవారిని ఈ సినిమాలో లైన్ మెప్పించవచ్చు. ఇలా సినిమాలో కొన్ని మూమెంట్స్ వరకు బాగున్నాయి. అలాగే సినిమాలో సెకండాఫ్ లో కొన్ని సీన్స్ బాగున్నాయి. మెయిన్ గా సముద్రంలో పలు యాక్షన్ సన్నివేశాలు బాగున్నాయి. వీటితో పాటుగా కొన్ని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా సినిమాలో అక్కడక్కడా ఇంప్రెస్ చేస్తాయి. అలాగే యంగ్ హీరో జీవి ప్రకాష్ కుమార్ మంచి పెర్ఫామెన్స్ ని అందించాడు. ఈ సినిమాలో తన రోల్ కి బాగా సెట్ అయ్యాడు. అలాగే పలు కీలక సన్నివేశాలలో తన నటన బాగుంది. ఈ సినిమాలో డీసెంట్ లైన్ ఉన్నప్పటికీ కథనం నడిపిన విధానం డిజప్పాయింట్ చేసి తీరుతుంది. చాలా స్లోగా బోర్ కొట్టించే సన్నివేశాలు, నిజానికి అనవసర సన్నివేశాలు అన్నిటినీ ఇరికించి ఈ సినిమాని తెరకెక్కించినట్టుగా అనిపించక మానదు. అలాగే ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలు పదే పదే తరచూ వస్తుండడం కూడా ఆడియెన్స్ కి చిరాకు తెప్పించేలా ఉంటాయి. దీనితో సినిమా మెయిన్ పాయింట్ కనెక్ట్ అయ్యి ఉండడం అనేది క్రమేపి తగ్గిపోతుంది. ఇక వీటితో పాటుగా ఈ సినిమాకి కేజీయఫ్ సినిమా తరహా ట్రీట్మెంట్ కూడా కనిపిస్తుంది. ఆ ఫ్లాష్ కార్డ్స్ ఇంకొన్ని బిల్డప్ ఎలివేషన్ సన్నివేశాలు ఆ సినిమా నుంచే ప్రేరణ చెంది చేశారా అన్నట్టు ఉంటాయి. ఇక సినిమాలో ఫస్టాఫ్ అయితే ఆడియెన్స్ సహనాన్ని టెస్ట్ చేయడానికే అన్నట్టు ఉంటుంది. ఆ ఇంటర్వెల్ వచ్చే వరకు అలా బోర్ గానే సాగుతుంది. ఇంకా సినిమాలో నటీనటుల సమస్యలు కూడా ఉన్నాయి. కొన్ని పాత్రలకి ఆ నటులు సెట్ కాలేదు. అలాగే దివ్య భారతి రోల్ కూడా సినిమాలో అనవసరం అనిపిస్తుంది. ఇంకా సినిమాలో గ్రాఫిక్స్ కూడా చాలా తక్కువ క్వాలిటీలో కనిపిస్తాయి. ఈ చిత్రంలో నిర్మాణ విలువలు బిలో యావరేజ్ గా ఉన్నాయి. నిర్మాణ విలువలు మాత్రమే కాదు టెక్నికల్ పరంగా కూడా సినిమాలో యావరేజ్ గానే అనిపిస్తుంది. ఆ విఎఫ్ఎక్స్ వర్క్ అయితే చాలా వీక్ అని చెప్పవచ్చు. జీవి ప్రకాష్ మ్యూజిక్ కూడా సోసో గానే ఉంది. సినిమాటోగ్రఫీ ఓకే. అలాగే ఎడిటింగ్ ఇంకా బెటర్ గా చేయాల్సింది. మూమెంట్స్ చాలా డల్ గా ఉన్నాయి. తెలుగు డబ్బింగ్ పర్వాలేదు. ఇక దర్శకుడు కమల్ ప్రకాష్ విషయానికి వస్తే.. తన మొదటి సినిమాకి కొంచెం డిఫరెంట్ గా ట్రై చేయాలి అనుకున్నారు కానీ అది బెడిసి కొట్టింది. స్క్రీన్ ప్లే పరంగా తాను ఇంకా హార్డ్ వర్క్ చేయాల్సి ఉంది. కేవలం కొన్ని ఎలిమెంట్స్ వరకు మాత్రమే తాను బాగా హ్యాండిల్ చెయ్యగలిగారు. ఇక మిగతా విషయాల్లో మాత్రం డిజప్పాయింట్ చేశారు. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ సముద్రపు అడ్వెంచర్ డ్రామా "కింగ్స్టన్" లో చాలా తక్కువ ఎలిమెంట్స్ మాత్రమే ఓకే అనిపించే రేంజ్ లో ఉంటాయి. జీవి ప్రకాష్ తన వల్ల అయ్యింది అంతా చేసాడు కానీ సినిమా కథనంలో లోపాలు ఉన్నాయి.




## అన్ని థియేటర్లలో టికెట్ ధర రూ.200: కర్ణాటక సీఎం

2025-26కు సంబంధించిన కర్ణాటక బడ్జెట్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.4,08,647 కోట్ల బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలు, మతపరమైన కేటాయింపులు, సినిమా ప్రమోషన్స్, మహిళా సాధికారికత వంటి అంశాల గురించి ఈసారి బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించారు. సినీ రంగానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను సిద్ధ రామయ్య ప్రభుత్వం సభ ముందుకు తీసుకువచ్చింది. ఆ రంగాన్ని ప్రోత్సహించడం కోసం సినిమా టికెట్ ధరలను రూ.200గా నిర్ణయించాలనుకుంటున్నట్లు చెప్పారు. మల్టీప్లెక్స్‌లతో సహా రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో అన్ని షోలకు ఇదే రేటు ఉంటుందని ఆయన తెలిపారు. సామాన్యులకు కూడా సినిమాను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కన్నడ సినిమాలను ప్రమోట్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను సైతం అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మైసూర్‌లో ఒక ఫిల్మ్‌సిటీ నిర్మించేందుకు 150 ఎకరాల భూమిని ఇస్తున్నట్లు ప్రకటించారు. దీని నిర్మాణానికి రూ.500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు.

## విరోధం వద్దు .. కలిసి పనిచేద్దాం

### భారత్‌కు చైనా మంత్రి సూచన



న్యూఢిల్లీ-బీజింగ్ పరస్పరం విరోధం పెంచుకొనే కంటే భాగస్వాముల్లా కలిసి పనిచేయడం ఉత్తమమని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆసియాలోనే కీలకమైన తమ రెండు దేశాల మధ్య సహకారం అత్యంత ముఖ్యమన్నారు. దీనిని ఆయన సమన్వయంతో చేసే నృత్యంతో పోల్చారు. "చైనా-భారత్ భాగస్వాములుగా పరస్పర విజయానికి సహకరించుకోవాలి. దీనిని సాధించడానికి డ్రాగన్-ఎలిఫెంట్ డ్యాన్స్ ఒక్కటే ఇరుపక్షాలకు ఉన్న సరైన మార్గం" అని వాంగ్ యీ వ్యాఖ్యానించారు. ఇరుదేశాలు పరస్పరం చిన్నబుచ్చుకోవడం కంటే.. ఒకరికొకరు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారమే రెండు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాలను బలోపేతం చేస్తుందన్నారు. ఇక న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య మెరుగైన సంబంధాలు ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ సౌత్ దేశాలకు కూడా ప్రయోజనమన్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసి.. అంతర్జాతీయ వేదికలపై గ్లోబల్ సౌత్ (పేద దేశాల) స్థానాన్ని శక్తిమంతం చేస్తుందన్నారు. ఇరుదేశాల మధ్య వివాదాలను దౌత్యమార్గంలో పరిష్కరించుకొంటామని.. సమష్టి ప్రయోజనాలను కాపాడుకోవడానికి సహకారం అవసరమని వాంగ్ అభిప్రాయపడ్డారు. "చర్చల ద్వారా పరిష్కారం కానీ సమస్యే లేదు. అదే సమయంలో సహకారంతో చేరుకోలేని లక్ష్యాలు లేవు" అని వెల్లడించారు. దక్షిణాఫ్రికాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల భేటీలో భారత మంత్రి జైశంకర్‌తో చైనా మంత్రి వాంగ్ యీ భేటీ అయ్యారు. ఆ తర్వాత కొన్ని వారాల్లోనే ఈ ప్రకటనలు వెలువడ్డాయి.



## ఆ విషయంలో మస్క్ కత్తి వాడాలి.. గొడ్డలి కాదు: ట్రంప్

అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నిర్వహిస్తున్నారు. వృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తుంది. ఆ సాకుతో ఉద్యోగులను భారీగా తొలగిస్తుండడంతో మస్క్‌పై పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ విమర్శలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. మస్క్ ఈ విషయంలో గొడ్డలి బదులు కత్తి(ఆపరేషన్లకు వినియోగించేది) వాడాలని చెబుతూ.. సామర్థ్యం గల ఉద్యోగులను తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డోజ్‌కు సూచించారు. "అవసరం లేనిచోట ఉద్యోగులను తొలగించడం చాలా ముఖ్యం. కానీ అత్యంత ప్రతిభ, ఉత్పాదకత ఉన్న ఉద్యోగులను కొనసాగించడం కూడా ముఖ్యమే" అని ట్రంప్ అన్నారు. డోజ్ తీసుకుంటున్న చర్యలపై ప్రతి రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్ సమావేశాలు ఏర్పాటుచేస్తామని పేర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను మస్క్ పెద్దఎత్తున తొలగిస్తుండడం దుందుడుకు చర్యగా ఉందని వస్తున్న విమర్శలపై విలేకరులు ఆయనను ప్రశ్నించగా ట్రంప్ వాటిని కొట్టిపడేశారు. మస్క్ సరైనవిధంగానే చర్యలు తీసుకుంటున్నారని.. ఈ నిర్ణయాల వల్ల దేశంలో పెద్ద మొత్తంలో వృథా ఖర్చులను అరికట్టవచ్చని అన్నారు. ఈ విషయంలో డోజ్‌తో కలిసి పనిచేయాలని తన కార్యదర్శులు, అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు.


## ఉమెన్స్‌డే స్పెషల్..

ప్రధాని మోదీ సభకు మహిళా పోలీసులతో భద్రత..

### దేశ చరిత్రలో ఇదే తొలిసారి

రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా గుజరాత్‌లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ ఈవెంట్‌లో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహారా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు.





ఇంజినీరింగ్, మెడికల్ విద్యను

## తమిళంలో బోధించండి..

### సీఎం స్టాలిన్‌కు అమిత్ షా కౌంటర్


ఇంజినీరింగ్, వైద్య విద్యను తమిళ భాషలో బోధించాలని తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కోరారు. హిందీ భాషను వ్యతిరేకిస్తూ స్టాలిన్ చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటర్‌గా అమిత్ షా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం స్థానిక భాషల్లో పరీక్షలు రాసే వీలు కల్పించిందని, ఇప్పుడు సీఐఎస్ఎఫ్ పరీక్షను తమిళంలోను రాయవచ్చు అని మంత్రి పేర్కొన్నారు. తమిళనాడులోని రాణిపేట్‌లో జరిగిన 56వ సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే ఈవెంట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. తమిళ విద్యార్థుల లబ్ధి కోసం ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో బోధించాలని సీఎం స్టాలిన్‌ను కోరుతున్నట్లు అమిత్ షా తెలిపారు. భారతీయ సంస్కృతిని బలోపేతం చేయడంలో తమిళనాడు కీలక పాత్ర పోషించిందన్నారు. పరిపాలనా సంస్కరణలైనా, ఆధ్యాత్మిక చింతనైనా, విద్య అయినా.. దేశ సమగ్రత, ఐక్యత అయినా తమిళనాడు పాత్రను విస్మరించలేమన్నారు.

## "ఆ తుపానుకు చెప్పండి.. అదుపులో ఉండమని"

### ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

అనుభవం లేకపోయినా ఒకేసారి ఉన్నత పదవిని చేపట్టడం ఎలా ఉందని ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు ప్రశ్న ఎదురైంది. ఓ జాతీయమీడియా సంస్థతో మాట్లాడుతూ దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఉర్దూ కవి రహత్ ఇందోరి రాసిన షాయరీని ప్రస్తావించారు. "నేను కొమ్మల నుంచి రాలిపోయే ఆకును కాను.. ఎవరైనా ఆ తుపానుకు కాస్త చెప్పండి.. అదుపులో ఉండమని" అంటూ బదులిచ్చారు. "ముఖ్యమంత్రిని కావడం నా కల కాదు. నా దారిలో నేను పని చేసుకుంటూ ముందుకెళ్లాను. ఈ పదవి లాటరీ కాదు. మన దేశంలో మహిళలపై ఉన్న గౌరవానికి ఇది చిహ్నం. మహిళలకు గుర్తింపు ఇవ్వాలనే సిద్ధాంతంతో సీఎంగా నన్ను నియమించినందుకు ప్రధాని మోదీ, పార్టీ నేతలకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం దేశ మహిళలకు మంచి సందేశాన్ని ఇస్తుంది" అని గుప్తా వెల్లడించారు. గత ప్రభుత్వాల పాలనలోని లోపాలను సరిదిద్దేందుకు, అవినీతిని పారదోలేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల విజయంతో రేఖా గుప్తా ఢిల్లీ సీఎంగా నియమితులయ్యారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమెకు ఈ అవకాశం దక్కింది. సీఎంగా ఎన్నికైన వెంటనే ఆప్ విమర్శలు చేయడంతో ఆమె దీటుగా బదులిచ్చిన సంగతి తెలిసిందే.





## నేను కంఫర్ట్‌గా లేనని చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా.. జర్నలిస్ట్‌లపై నటి ఆగ్రహం

టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. గురువారం ఈ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో కొందరు జర్నలిస్టులు చేసిన పని రుక్సార్‌కి ఆగ్రహం తెప్పించింది.